నేటి మనదేశమ్
సంపాదకీయం

ప్రజాస్వామ్యానికి హాని

రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నగర, పుర పాలికల్లో మూడు రోజుల నామినేషన్ల ఘట్టం హింసాత్మకం కావడం ప్రజా స్వామ్యానికి కళంకం. పలు చోట్ల అధికార టిడిపి కూటమి దౌర్జ న్యాలు కంచే చేను మేసిన చందం. శాంతియుతంగా స్వేచ్ఛా యుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వ బాధ్యత. కాగా అధికారంలో పాల్పం చుకున్న మంత్రులు, ఎంఎల్ఏలే కర్త, కర్మ, క్రియగా వ్యవహరించి తమ వారితో ఘర్షణలకు ఉసిగొల్పడం అభ్యంతరకరం. అర్బన్ లోకల్ బాడీల్లో నామినేషన్ల ప్రక్రియ శు క్ర-శని- ఆదివారాల్లో నిర్వహించగా మూడు రోజులూ ఉద్రిక్తతల నడుమే కొనసాగింది. నామినేషన్లు వేయనీకుండా అడ్డుకోవడం, పత్రాలను బలవంతంగా లాక్కొని చించివేయడం, నామినేషన్ కేంద్రాలకు రానీకుండా అటకాయింపులు, కిడ్నాప్‌లు, బెదిరింపులు, రాళ్లు రువ్వడం, కర్రలు, కత్తుల వంటి మారణాయుధాలతో దుండగుల స్వైర విహారం చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా ఆటవిక రాజ్యంలో ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. నామినేషన్ల దగ్గరే సుపారీ గ్యాంగ్‌లు తుపాకులతో పోలీసులకు పట్టుబడటం పరాకాష్ట. పుంగనూరులో ప్రతిపక్ష వైసిపి ఎంపి మిథున్‌రెడ్డిపై దాడి, రాయచోటిలో వైసిపి కార్యాలయం ధ్వంసం, కార్లకు నిప్పు, కడప, పులివెందులలో అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు గాలిలో కాల్పులు, లాఠీఛార్జీలు శాంతి భద్రతలను ప్రశ్నిస్తున్నాయి. తిరుపతి, ధర్మవరం, రాజంపేట, కమలాపురం, మైదుకూరు, బద్వేలు, దాచేపల్లి, గురజాల... చాలా చోట్ల అధికారపార్టీ దాష్టీకాలు నడిచాయి. తిరుపతి, కడప, బద్వేలులో వామపక్ష పార్టీ అభ్యర్థుల నామినేషన్లనూ అడ్డుకున్నారు. నామినేషన్ల సందర్భంగా చెలరేగిన హింసాత్మక ఘర్షణలకు కారణం మీరంటే మీరంటూ అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొత్తవేమీ కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగి జగన్ పార్టీని దావుద్ ఇబ్రహీం గ్యాంగ్‌గా, టిడిపిని జగన్ తాలిబాన్లతో పోల్చారు. ఎన్నికల్లో అధికార కూటమి అరాచకాలకు పాల్పడుతోందని, నిలువరించాలని రాష్ట్ర గవర్నర్‌ను, ఎన్నికల కమిషనర్‌ను మాజీ సిఎం జగన్ కలిసి విజ్ఞప్తి చేశారు. రాజ్యం హింసకు పాల్పడుతున్నప్పుడు రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని ప్రతిపక్షాలు కలిసి శాంతి నెలకొల్పాలని అభ్యర్థించవచ్చు. తమ హయాంలో స్థానిక ఎన్నికల్లో పెచ్చరిల్లిన అప్రజాస్వామిక చర్యలను వైసిపి దాటవేయడం సబబు కాదు. వైసిపి జమానాలో స్థానిక ఎన్నికల వేళ ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి గగ్గోలు పెట్టింది. ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలను బాయికాట్ చేసింది. రాష్ట్రపతి పాలన పెట్టాలని, పారామిలటరీని దించాలని కేంద్రాన్ని కోరింది. సేమ్ సీన్ ఇప్పుడు రివర్స్ అయింది. ప్రతిపక్ష టిడిపి ప్రభుత్వ అరాచకాలపై నాడు ప్రతిపక్షంలో ఉండగా టిడిపి ఏ డిమాండ్లయితే చేసిందో ప్రస్తుతం విపక్షంలో ఉన్న వైసిపి వాటినే ఎత్తుకుంది. తాము అధికారంలోకి వస్తే ఎవ్వరినీ వదిలిపెట్టబోమని స్వయంగా జగన్ హెచ్చరిం చడం ద్వారా తామూ అవే అరాచకాలు కొనసాగి స్తామనడం ఆక్షేపణీయం.కళ్లముందు అరాచకాలు కనబడుతున్నా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాల్సిన ఎస్ఇసి ఏం చేస్తున్నదనేది సగటు పౌరుడి ప్రశ్న. ఆటంకాలు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ఎస్ఇసి హెచ్చరికలు మీడియాకే పరిమితమని నామినేషన్ల సందర్భంగా నెలకొన్న హింసతో తెలిసిపోతుంది.

నేటి ఉదయం 8 గంటల నుండి అభ్యర్థుల జాబితా పరిశీలన



కొత్తవలస నేటి మన దేశం ప్రతినిధి:- కొత్తవలస మండలంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎంపిటీసీ నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ముగియడంతో నేటి ఉదయం 8 గంటల నుండి అభ్యర్థుల జాబితా పరిశీలన జరుగుతుందని దీనికి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన ప్రతి ఒక్క అభ్యర్థితో పాటు ప్రపోజల్ చేసినవారు సాక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు

పాడుపు నుంచి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు
వాకాటి కరుణ



విజయనగరం, , అక్టోబర్ 24 (నేటి మనదేశమ్) : అఖిల భారత డ్వాక్రా బజార్ (సరస్ మేళా-2026) విజయనగరంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని మాన్సాస్ గ్రౌండ్లో ఈ ప్రదర్శనను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి డాక్టర్ ఎ.కృష్ణప్రసాద్‌తో కలిసి సెర్ప్ సీఈవో వాకాటి కరుణ ప్రారంభించారు. ఈ మేళాలో ఏర్పాటైన 254 స్టాల్స్‌లోని వస్తువులను అధికారులు ఆసక్తిగా తిలకించారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన హస్తకళలు, కళాత్మక వస్తువులు, వివిధ పరికరాలు, తినుబండారాలు, దుస్తులు, వస్త్రాలు ఆకట్టుకున్నాయి. ఏపీ నుంచే కాకుండా, కేరళ, అస్సాం, గుజరాత్ తదితర రాష్ట్రాలనుంచి కూడా మహిళా సంఘాలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కళావేదిక వద్ద ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో వాకాటి కరుణ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు పొదుపు చేసే స్థితి నుంచి, మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారని అన్నారు. రాష్ట్రంలో సుమారు కోటి మంది మహిళలు స్వయం సహాయక సంఘాలుగా బలీయమైన శక్తిగా రూపొందారని, ఇది గర్వకారణమని పేర్కొన్నారు. అందువల్లే వారికి బ్యాంకులు సులువుగా రుణాలను అందిస్తున్నాయన్నారు. పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా ఏటా ఇక్కడ సరస్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. మహిళలు తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇలాంటి సరస్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య సంఘ ఆధ్వర్యంలో
సామూహిక కుంకుమార్చన



భీమునిపట్నం, అక్టోబర్ 24 (నేటి మనదేశమ్) : సంగివలస ఫార్చ్యూన్ స్క్వేర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ జగద్గురు ఆది శంకరా చార్య బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘ ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహిం చారు. లోక కళ్యాణార్థం శ్రీ లలితా పరా భట్టారికా అమ్మవారికి గౌరవ అధ్యక్షులు మధిర వెంకట రమణ, దార్లపూడి కైలాసం మరియు మేకా శంకర శాస్త్రిల పర్యవేక్షణలో ఈ లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టా మని సంఘ అధ్యక్షుడు నేతేటి శశిభూషణ్ శర్మ తెలియజేశారు.భీమిలి పరిసర ప్రాంతాల బ్రాహ్మణ కుటుంబాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో మహిళలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహిం చారు. సామూహిక పూజా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా బ్రాహ్మణ కుటుంబాలలో ఐక్యతను పెంపొందించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ భక్తులతో పాటు శ్రీ జగద్గురు ఆది శంకరా చార్య బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘ ఉపాధ్యక్షుడు చిట్టిల్ల శ్యామ్ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి బూరాడ అజయ్ కుమార్ శర్మ, కోశాధికారి పెంట వెంకట రమణ, సంయుక్త కార్యదర్శి ఉప్పులూరి జగన్నాథ శాస్త్రి లతో పాటు గౌరవ సలహాదారు నేరేళ్ల విశ్వేశ్వర శర్మ, మాజీ అధ్యక్షుడు రామాయణం బుచ్చి వరాహ కామేశ్వరరావు, బ్రాహ్మణ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేఖవాణిపాలెం ఎంపిటిసి కూటమి అభ్యర్థిగా
యరబాల కృష్ణవేణి నామినేషన్ దాఖలు



భీమునిపట్నం: అక్టోబర్ 24 నేటి మనదేశమ్ : భీమిలి మండలం రేఖవాణిపాలెం ఎం పి టి సి కూటమి అభ్యర్థిగా యరబాల కృష్ణవేణి శుక్రవారం భీమిలి మండల పరిషత్ కార్యాల యంలో నామినేషన్ పత్రా లు సమర్పించారు. ముందు గా రేఖవాణిపాలెం గ్రామం నుండి తెలుగుదేశం కూటమి పక్షాల నాయకులు, కార్యకర్తలతో భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఎన్ రాజు అనిల్ ప్రసాద్ కూటమ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కార్పొరేషన్ ఎన్నికలకు దక్షణ వైసీపీ వ్యూహరచన
వాసుపల్లి నాయకత్వంపై పూర్తి నమ్మకం
సమన్వయ కమిటీ సమావేశంలో మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి



విశాఖపట్నం, అక్టోబర్ 24 (నేటి మన దేశమ్) : దక్షిణ వైసీపీ సమన్వయ కమిటీ సమావేశం ఆశీలమెట్ట కార్యాలయంలో శు క్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వరుదు కళ్యాణి మాట్లాడుతూ "దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్ కుమార్ నాయకత్వంపై పార్టీకి పూర్తి నమ్మకం ఉంది. ఆయన నాయకత్వం తిరుగులేనిది. అభ్యర్థులందరూ కచ్చితంగా గెలుపు దిశగా అడుగులు వేయాలి" అని సూచించారు. "కూటమి ప్రభుత్వం చేసిన అక్రమాలు, అన్యాయాలపై ప్రజలకు వివరించాలి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సుపరిపాలనను, సంక్షేమ పాలనను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి అభ్యర్థిపై ఉంది. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వైసీపీ ప్రభుత్వంలో చేసిన మంచి పనులను వివరించి, ప్రస్తుతం ప్రభుత్వంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. కచ్చితంగా వైసీపీ జెండా ఎగురవేస్తాం. మేయర్ స్థానంలో మీతో పాటు నగర అభివృద్ధికి బాటలు వేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని పిలుపునిచ్చారు.జగన్ అండగా ఉన్నారు..వాసుపల్లి : మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లా డుతూ "మనకు అండగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. కూటమి అరాచకాలకు భయపడే ప్రసక్తే లేదు. నూటికి నూరు శాతం కార్పొరేషన్ ఎన్నికల పోరుకు మనం సిద్ధంగా ఉన్నాం" అని స్పష్టం చేశారు. "దక్షిణ నియోజకవర్గంలో అభ్యర్థు లందరూ ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును కలవాలి. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా జరపాలి. దక్షిణంలో భారీ మెజారిటీతో గెలుపును వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి అందించాలి" అని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న బాజపా కూటమి
98వ వార్డులో కృష్ణంరాజుతో కలిసి కేఎన్ఆర్ ప్రచారం



విశాఖపట్నం, అక్టోబర్ 24 (నేటి మనదేశమ్) :గాజువాక 98వ వార్డు విశ్వేశ్వ రయ్య నగర్ మరియు అరణోదయ కాలనీలో కూటమి అభ్యర్థి దేనంకొండ కృష్ణంరాజుతో కలసి నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి కమలం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కృష్ణంరాజు మాట్లాడుతూ తనను గెలిపిస్తే 98వ వార్డులో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో కూటమి నాయకులు కట్టా పద్మ, పప్పు శంకరరావు, పప్పు శంకరరావు, రవికుమార్, చౌదరి, శ్రీనివాసరావు, రోహిణి, రూపాదేవి, పావని,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలు ఎన్నికల్లో
ఉత్కంఠ రేపుతున్న అభ్యర్థుల ఎంపిక
- చివరి క్షణంలో కొత్తవలస జడ్పిటిసి స్థానానికి
- చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర నామినేషన్



కొత్తవలస, అక్టోబర్ 24 నేటి మనదేశం ప్రతినిధి:- కొత్తవలస మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ మొదలైన నాటి నుండి జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజా ప్రతినిధులతో సహా ప్రజలకు అంతు చిక్కని రీతిలో చెక్కర్లు కొడుతున్నాయి కొత్త వలస మండలంలో కూటమి పార్టీ నాయ కులకు సీట్ల పంపిణీ జరిగిన కొంతమంది జనసేన బీఫామ్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు నామి నేషన్లు దాఖలు చేయగా టిడిపిలో సైతం అదే వరవడిని కొంత మంది అభ్యర్థులు కొనసాగిం చారు. ప్రతిపక్ష వైసిపి పార్టీకి మాత్రం కొన్ని స్థానాలలో అభ్యర్థుల కొరత వేధించ టంతో చివరి క్షణాలలో ఎవరో ఒకరితో నామినేషన్ దాఖలు చేయిం చారు కొన్ని ఎంపీటీసీ సిగ్మెంట్లలో అభ్యర్థుల విజయం సునాయా సమైన కొన్ని ఎంపీటీసీ సిగ్మెంట్లలో మాత్రం అభ్యర్థులు నామినేషన్ పత్రాలు విత్డ్రా చేసుకోకుంటే పోటీ తప్పేటట్లు లేదు అని ప్రజలుప్రజా ప్రతినిధులు పెదవి విరిస్తున్నారు.

హోం మంత్రి వంగలపూడి అనితను కలిసిన
విశాఖపట్నం మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణి
విశాఖ మేయర్ కూటమి అభ్యర్థి ముక్కా శ్రావణికి హోం మంత్రి అనిత అభినందనలు
రికార్డు మెజారిటీతో ముక్కా శ్రావణిని గెలిపించాలి - హోం మంత్రి వంగలపూడి అనిత



విశాఖపట్నం, అక్టోబర్ 24 (నేటి మన దేశమ్) : విశాఖపట్నం జీవీఎంసీ మేయర్ కూటమి అభ్యర్థి ముక్కా శ్రావణి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం విశాఖ పట్నంలోని ఎంవీపీ కాలనీ క్యాంపు కార్యా లయంలో హోం మంత్రి అనితతో ముక్కా శ్రావణి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అనిత శ్రావణిని శాలువాతో సత్కరించి అభినందిం చారు. ఈ భేటీలో పలు అంశాలపై ఇరువురు చర్చించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎన్డీఏ కూటమికి ఎన్నికల్లో అఖండ విజయం ఖాయ మని హోం మంత్రి అనిత ధీమా వ్యక్తం చేశారు. జీవీఎంసీ మేయర్ కూటమి అభ్యర్థి ముక్కా శ్రావణిని రికార్డు మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

భీమునిపట్నం అక్టోబర్ 24 (నేటి మనదేశమ్) : భీమిలి మండలం, దాకమర్రిలో శు క్రవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా అక్రమంగా 727 క్వార్టర్ మద్యం బాటిల్స్ ను తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలను పట్టుకుని, మద్యం బాటిల్స్ తో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు భీమిలి సి ఐ జి. దివాకర్ యాదవ్ తెలిపారు. సిఐ ఇచ్చిన వివరాలు ప్రకారం శుక్రవారం దాకమర్రిలో జరిగిన వాహనాల తనిఖీ లో భాగంగా అక్రమంగా మద్యం తరలిస్తున్న అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

ఫారం జి

బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం

(భారత దివాలా మరియు బ్యాంక్రప్సీ బోర్డు (కార్పొరేట్ వ్యక్తుల కోసం దివాలా పరిష్కార (ప్రక్రియ) నిబంధనలు, 2016లోని నిబంధన 36A యొక్క ఉప-నిబంధన (1) ప్రకారం)

	సంబంధిత వివరాలు	
1	కార్పొరేట్ రుణగ్రహీత పేరు, పాన్ & సిఐఎన్/ ఎల్ఎల్పి నంబర్‌తో పాటు.	బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCM5940P CIN: U68200AP1992PTC013774
2	నమోదిత కార్యాలయ చిరునామా	ఇంటి నం. 1-81, గణపతి నివాస్ శ్రీనివాస నగర్, NCS రోడ్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 535001
3	వెబ్‌సైట్ యొక్క URL	అందుబాటులో లేదు
4	అధికశాతం స్థిరాస్తులు ఉన్న ప్రదేశం యొక్క వివరాలు	అందుబాటులో లేదు
5	ప్రధాన ఉత్పత్తులు/సేవల స్థాపిత సామర్థ్యం	అందుబాటులో లేదు
6	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/సేవల పరిమాణం మరియు విలువ	గత ఆర్థిక నివేదిక FY 2024-2025 ప్రకారం- శూన్యం
7	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	అందుబాటులో లేదు
8	గత రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (ఫ్రెయ్యాళితో సహా), రుణదాతల జాబితాలతో సహా మరిన్ని వివరాలు	మరిన్ని వివరాలు bfpl.cirp26@gmail.com అనే ఈ-మెయిల్‌లోని వివరణాత్మక EOIలో అందుబాటులో ఉన్నాయి.
9	కోడ్ యొక్క సెక్షన్ 25(2)(H) కింద వీర్మాన దరఖాస్తుదారుల అర్హత ఈ URLలో అందుబాటులో ఉంది: www.truueipe.com	మరిన్ని వివరాలు bfpl.cirp26@gmail.com అనే ఈ-మెయిల్‌లోని వివరణాత్మక EOIలో అందుబాటులో ఉన్నాయి.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేదీ	అసలు తేదీ- 12 సెప్టెంబర్ 2026 సవరించినది తేదీ - 9 నవంబర్ 2026
11.	సంభావ్య వీర్మాన దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేదీ	అసలు తేదీ -16 సెప్టెంబర్ 2026 సవరించినది తేదీ - 13 నవంబర్ 2026
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరాలు సమర్పించడానికి చివరి తేదీ	అసలు తేదీ - 21 సెప్టెంబర్ 2026 సవరించినది తేదీ - 18 నవంబర్ 2026
13.	సంభావ్య వీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేదీ	అసలు తేదీ - 25 సెప్టెంబర్ 2026 సవరించినది తేదీ - 21 నవంబర్ 2026
14.	సంభావ్య పరిష్కార దరఖాస్తుదారులకు సమాచార మెమోరాండం, మూల్యాంకన మ్యాట్రిక్స్ మరియు పరిష్కార ప్రణాళికల కోసం అభ్యర్థనను జారీ చేసిన తేదీ	అసలు తేదీ - 30 సెప్టెంబర్ 2026 సవరించినది తేదీ - 26 నవంబర్ 2026
15.	వీర్మాన ప్రణాళికలను సమర్పించడానికి చివరి తేదీ	అసలు తేదీ - 30 అక్టోబర్ 2026 సవరించినది తేదీ - 26 డిసెంబర్ 2026
16.	ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించడానికి ఈ ఇమెయిల్ ఐడిని ద్వారా చేయండి	bfpl.cirp26@gmail.com
17.	MSMEగా కార్పొరేట్ రుణగ్రహీత యొక్క రిజిస్ట్రేషన్ స్థితి వివరాలు)	వర్తించదు

ఐపి మైలవరపు సుజాత
మెస్సర్స్. బ్లాక్‌బర్న్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్
వారి రిజల్యూషన్ ప్రొఫెషనల్
రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/00434/2023-2024/14286

తేదీ: 25.10.2026
స్థలం: విశాఖపట్నం